క్లుప్తంగా

నర్సరీల తనిఖీ

గోనెగండ్ల : నర్సరీలు ఏర్పాటు చేసుకున్న యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజినేయులు సూచించారు. మంగళవారం గోనెగండ్లలో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఉద్యానవన శాఖ అధికారిణి శ్రీవాణి, సిబ్బంది జగదీష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

నందవరం : విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్‌ఐ ఎం.కేశవ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కనకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


భీమన్న(ఫైల్)

నందవరం : అడ్డు వచ్చిన కుక్కను తప్పించబోయి ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి తెలుగు భీమన్న(28) మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో చోటు చేసుకుంది. తెలుగు భీమన్న రాఘవేంద్ర స్వామి సర్కిల్‌లోని పెట్రోల్ బంకులో బైక్‌కు పెట్రోల్ కొట్టించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా కల్లుపెంట సమీపంలో రోడ్డుపై కుక్క అడ్డం రావడంతో భీమన్న హఠాత్తుగా బైక్‌ను ఆపే క్రమంలో అదుపుతప్పి కింద పడడంతో తలకు గాయ మైంది. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతిడికి భార్య లింగేశ్వరి, మూడు నెలల కూతురు వర్షిత ఉన్నారు.

ఆటో ఢీకొని వ్యక్తి దుర్మరణం

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని గువ్వలదొడ్డి గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం ఆటో ఢీకొని కురవ నాగన్న(45) అనే వ్యక్తి మృతి చెందాడు. గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు పూజారి మల్లేష్ తండ్రి నాగన్న అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలకు నందవరం మండలం కనకవీడు గ్రామానికి చెందిన కురవ నాగన్న వచ్చాడు. అంత్యక్రియలు పూర్తి అయ్యాక తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వ్యక్తిని చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

యూరియా పంపిణీ పరిశీలన

ఎమ్మిగనూరురూరల్: డివిజన్ స్థాయిలో ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, మంత్రాలయం మండలాల రైతులకు ఇప్పటి వరకు 4910 బస్తాల యూరియా 1646 మంది రైతులకు పంపిణీ చేసినట్లు ఏడీఏ మహమ్మద్‌ఖాద్రి, మండల వ్యవసాయాధికారి మదిరిపల్లె శివశంకర్ తెలిపారు. మంగళవారం స్థానిక డీసీఎంఎస్ వద్ద ఎరువుల పంపిణీని పరిశీలించారు. ఏఈవోలు నరసింహులు, రసూల్, వినోద్, జగదీష్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల విభజనపై సమావేశం

మంత్రాలయం రూరల్ : 1,200 మంది ఓటర్లకు ఎక్కువ ఉన్న గ్రామాల్లో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్పెషల్ డీప్యూటీ కలెక్టర్ అనురాధ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో పోలింగ్ కేంద్రాల విభజన, నూతన కేంద్రాల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 35 పోలింగ్ కేంద్రాలలో 1,200 మంది కంటే ఎక్కువగా ఉన్న ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను రెండుగా విభజించాల్సి ఉందని వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు రమాదేవి, రజనీకాంతరెడ్డి, వేణుగోపాల్, డీటీ గురురాజ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మకు జలాభిషేకం


ఊరేగింపులో కలశాలతో చిన్నారులు, మహిళలు

ఆదోని అర్బన్: ఆషాఢమాసం సందర్భంగా పట్టణంలోని చిన్న మార్కెట్‌లో వెలిసిన గ్రామదేవతలు మారెమ్మ, సుంకులమ్మలకు మంగళవారం జలాభిషేకం చేశారు. ఎమ్మిగనూరు రోడ్డులో వెలిసిన శ్రీ కృష్ణ దేవాలయం నుంచి చిన్నమార్కెట్‌లో వెలిసిన మారెమ్మ, సుంకులమ్మ దేవాలయం వరకు మహిళలు, చిన్నారులు మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చారు. అలాగే పురుషులు చలువ బిందెలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు జలాభిషేకం చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నరసింహులు, లక్ష్మన్న, ఉపేంద్రకుమార్, నాగప్ప, హనుమంతు, చిన్న ఈరన్న పాల్గొన్నారు.


పెద్దకడబూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కౌతాళంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ప్రహ్లాదచారి


కోసిగిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వైఎస్సార్

- ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి
- ఘనంగా వైఎస్సార్ జయంతి
- బాపుల దొడ్డిలో నూతన విగ్రహావిష్కరణ


వైఎస్సార్ విగ్రహావిష్కరణ చేసి జోహార్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

పెద్దకడబూరు: ఉమ్మడి రాష్ట్రంలోని ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానేత దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని పెద్దకడబూరు మండలంలోని బాపుల దొడ్డి గ్రామంలో నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా పెద్ద తుంబళం క్రాస్ రోడ్డు నుంచి బాపుల దొడ్డి గ్రామం వరకు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఎమ్మెల్యే కేక్ కట్ చేసి వైఎస్సార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాపుల దొడ్డి గ్రామంలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేశారన్నారు. మీ ప్రతాపం విగ్రహాలపై కాదు దమ్ము ధైర్యం ఉంటే నేరుగా ఢీకోవాలన్నారు. అంతేకానీ దొంగచాటుగా విగ్రహాలపై ప్రతాపం చూపటం సిగ్గుచేటన్నారు. మరోసారి విగ్రహాల జోలికొస్తే ఊరుకోమన్నారు.

మితిమీరిన కూటమి నేతల దౌర్జన్యాలు

కూటమి నాయకుల దౌర్జన్యాలు మితిమీరాయని, ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తల పై తప్పుడు కేసులు పెట్టి ఒత్తిళ్లకు గురి చేస్తున్నారన్నారు. ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు. జగనన్న పరిపాలన కులం, మతం, పార్టీలు చూడకుండా నిష్పక్షపాతంగా సాగించారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ నాయకులు మహదేవప్ప, మహదేవ, గ్రామ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

- పెద్దకడబూరులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు రవిచంద్రరెడ్డి మండల అధ్యక్షుడి ఇంటి నుంచి బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం రాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ విజయేంద్రరెడ్డి, పార్టీ జిల్లా యువజన విభాగ కార్యదర్శి శివరామిరెడ్డి, పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు ముక్కరన్న, నాయకులు నవీన్‌రెడ్డి, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెచప్పుడు డాక్టర్ వైఎస్సార్

మంత్రాలయం/మంత్రాలయం రూరల్: మంత్రాలయంలో వైఎస్సార్‌సీపీ నేత వై.ప్రదీప్‌రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి అంజలిఘటించి కేక్ కట్ చేశారు. రచ్చుమర్రి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేతలు వెంకోబా, రోగప్ప, మాలపల్లి గ్రామంలో వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ నాయకులు గురురాజారావు, సర్పంచ్ సీతారామిరెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలిఘటించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి, మండల ఇన్‌చార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, కాంతరెడ్డి, సర్పంచ్ తెల్లబండ్లభీమయ్య, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.


మంత్రాలయంలో వైఎస్సార్ విగ్రహానికి అంజలిఘటిస్తున్న వై.ప్రదీప్‌రెడ్డి

కౌతాళం: మండల కేంద్రమైన కౌతాళంలో మండల కన్వీనర్ ప్రహ్లాదచారి, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, సర్పంచ్ పాల్‌దినకర్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కౌతాళం సింగల్ విండో మాజీ అధ్యక్షుడు దాట్ల కృష్ణంరాజు, దాట్ల యూత్ ఆధ్వర్యంలో కూడా జయంతిని నిర్వహించారు. మండల పరిధిలోని బదినేహాల్ గ్రామంలో వీరభద్రగౌడ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన సేవల్ని కొనియాడారు. ఎరిగేరి గ్రామంలో గ్రామ ఇన్‌చార్జ్ నీలకంఠరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిక్కయ్య, పొదలకుంట ఎంపీటీసీ మూకన్న, దాట్ల సుబ్బారాజు, కౌతాళం మాజీ సర్పంచ్ అవతారం,


వందగల్‌లో కేక్‌కట్ చేస్తున్న సర్పంచ్ కొరవంజమ్మ

వడ్డెరాము, షేక్షావలి, మాజీ ఎంపీటీసీ ఉమకాంత్ రెడ్డి, భీమేష్, వెంకటరామరాజు, అబ్దుల్‌సమద్, నాయకులు పాల్గొన్నారు.

కోసిగిలో వైఎస్సార్ జయంతి

కోసిగి: స్థానిక హనుమాన్ జంక్షన్‌లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షులు బెట్టనగౌడ, ఎంపీపీ ఈరన్న, నాడుగేని నాగరాజు, షంషుద్దీన్, జగదీష్ స్వామి, నాయకులు పాలాభిషేకం చేశారు. నాయకులు మంగమ్మ, బుళ్లి నరసింహులు, కాంట్రాక్టర్ నాగరాజు, గానిగ వీరస్వామి, ప్రతాప్, బసిరెడ్డి, నరసింహుల గౌడ, వెంకటేష్, కోసిగయ్య తదితరులు పాల్గొన్నారు. వందగల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కొరవంజమ్మ, వైఎస్సార్ సీపీ నాయకుడు కాలువ లక్ష్మయ్య ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మధుసూదన్, చిత్రంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ, చైర్‌పర్సన్ లోకేశ్వరి


ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆదోని టౌన్: రైతు బాంధవుడు, ఆరోగ్యశ్రీ ప్రదాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని మంగళవారం ఆదోని పట్టణంలో కనుల పండువగా నిర్వహించారు. పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఊరూరా వాడవాడనా మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. విగ్రహానికి అభిషేకాలు చేశారు. పట్టణంలోని గౌస్ ఆసుపత్రి రోడ్డులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం, జలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు శశికళ, జిల్లా కార్యదర్శి చంద్రకాంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు దేవాలు గజమాల వేసి నివాళులర్పించారు. మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శశికళ మాట్లాడుతూ.. వైఎస్సార్ ప్రజల గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మహోన్నతమైన సంక్షేమ పథకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు విద్యనందించి ప్రయోజకులను చేశారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత గుండె ఆపరేషన్లు, అనేక జబ్బులకు వైద్యం చేయించాలన్నారు. రూపాయికి కిలో బియ్యాన్ని పేదలకు పంచిపెట్టి కడుపునిండా అన్నం పెట్టిన అన్నదాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డేనని గుర్తు చేశారు.

రక్తదానం

వైఎస్సార్ జయంతి సందర్భంగా మంగళవారం ఎస్కేడీ కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అభిమానులు రక్తదానం చేశారు. ఎస్సీ సెల్ ఆదోని నియోజకవర్గ కార్యదర్శి వై.పి.గంగాధర్‌తో పాటు మరికొంత మంది రక్తాన్ని దానం చేశారు.

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

ఆదోని పట్టణంలోని మాతాశిశు, ఏరియా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మహిళా విభాగం అధ్యక్షురాలు శశికళ, పట్టణాధ్యక్షులు దేవా, నాయకురాలు లక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ సి.హెచ్.లోకేశ్వరి, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి శ్రీలక్ష్మితో పాటు పార్టీ శ్రేణులు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. చంద్రకాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కిషోర్,


విరుపాపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేకు కట్ చేస్తున్న నాయకులు, కార్యకర్తలు


పెద్దహరివాణం గ్రామంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నాయకులు

మారెన్న, నారాయణ, ఇస్మాయిల్, నాసీర్, వసీం పాల్గొన్నారు.

గ్రామాల్లో వేడుకలు

ఆదోని రూరల్: మండలంలోని విరుపాపురం గ్రామంలో జెడ్పీటీసీ ఆనంద్, సర్పంచ్ ప్రహ్లాద్, ఎంపీటీసీ శివకుమార్, నాయకులు వైకుంఠ వాసులు తిమ్మప్ప, నరసప్ప, కేశన్న ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. మండలంలోని కపటి గ్రామంలో నాయకులు చంద్రశేఖర్‌గౌడ్, రాఘవేంద్రగౌడ్, గోపాల్‌గౌడ్, కడబూరయ్య, నాయక్‌నారాయణ, దేవదాస్, రామిరెడ్డి, ఆశీర్వాదం, దేవరాజ్ తదితరుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వైస్ ఎంపీపీ వీరేష్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, నాయకులు కర్రెప్ప, మారెప్ప, పెద్దతుంబళం సర్పంచ్ ఉచ్చప్ప, కాంట్రాక్టర్ బసవరాజ్, నరసయ్య, హనుమంతరెడ్డి, శివరాజ్, ఈరన్న పాల్గొన్నారు.


ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న బుట్టా రేణుక, ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి


పట్టణంలోని భవిత కేంద్రంలో దివ్యాంగులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం


హాలహర్విలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు


గోనెగండ్లలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పేదల ఆరోగ్య ప్రదాత

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక
- ఎమ్మిగనూరులో ఘనంగా వైఎస్సార్ జయంతి
- పట్టణంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు

ఎమ్మిగనూరుటౌన్: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల కోసం సంక్షేమ పథకాలు, బృహత్తర పథకం ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి ఆరోగ్య ప్రదాతగా నిలిచారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కేక్‌కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు చేశారు. అనంతరం స్థానిక భవిత కేంద్రంలో సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్‌లతో కలిసి దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలోపాలు, బ్రెడ్లు, ప్రభుత్వ కళాశాల హాస్టల్‌లో 200మంది విద్యార్థినులకు బెడ్‌షీట్లు, సరస్వతి మందిర్‌లో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేశారు.

తండ్రి బాటలో తనయుడు..

మహానేత వైఎస్సార్ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అందులో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని బుట్టా రేణుక, ఎర్రకోట జగన్ తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఇళ్లు, భూపంపిణీ, రుణ మాఫీ, పావలా వడ్డీకే రుణాలు, జలయజ్ఞ లాంటి పథకాలకు ఆద్యుడయ్యాడన్నారు. ప్రస్తుతం అదే స్ఫూర్తితో ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించి సువర్ణపాలన అందిచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కామర్తి నాగేషప్ప, రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి లక్ష్మికాంతరెడ్డి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజారత్నం, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి మాచాని వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి సునీల్‌కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి యూకే రాజశేఖర్, భీమిరెడ్డి, నాయకులు రియాజ్‌అహమ్మద్, కోటకొండ నరసింహులు, మహబూబ్‌బేగ్, గౌరవయ్య, మాబ్బాషా, డిష్ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన అభిమానం

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక వెంకటాపురం కాలనీ ప్రజలు పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నరు. ఇందులో భాగంగా కౌన్సిలర్ బజారి, యూత్ నాయకుడు రాజుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఖాశింవలి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వీరేషయాదవ్‌లు పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు.

మరువలేని మహానేత వైఎస్సార్

నందవరం : జనహృదయ నేత డాక్టర్ వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ మహిళ విభాగపు నాయకురాలు సావిత్రమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను జరువుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హజరత్ బిలాల్, తిమ్మప్ప, జయన్న, జయరాజు, శాంతి రాజు, దావీదు, రమేష్, బజారి తదితరులు పాల్గొన్నారు.

- గోనెగండ్ల : మండల కేంద్రం గోనెగండ్లలో మండల కన్వీనర్ కేవీ కృష్ణారెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి కాశీరెడ్డి, జిల్లా యాక్టివీటి కార్యదర్శి బందెనవాజ్, బీసీ సెల్ అధ్యక్షుడు మురళీ నాయుడులతో కలిసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సర్కిల్‌లో కేక్ కట్ చేసి ఒకరిని ఒకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చికెన్ రాజా, వైఎస్సార్‌సీపీ నాయకులు దొరబాబు, ఇమ్రాన్, ఉరుకుందు రెడ్డి, పద్మనాభం, ఉస్మాన్, నదిముల్లా, ఉరుకుందు, మాబువలి, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం


వేదికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

మంత్రాలయం రూరల్ : మండల పరిధిలోని రాంపురం గ్రామంలో రామలింగేశ్వ స్వామి తేరు బజారులో బుధవారం ఉదయం 10 గంటలకు బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి తెలిపారు. మంగళవారం రాంపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే స్థల పరిశీలన చేశారు. ఈ సమావేశం ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ప్రదీప్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించనున్నారు. ఆయన మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచిన పూర్తి స్థాయిలో ఇచ్చిన హామీలు అమలు చేయక ప్రజలను మోసం చేశారన్నారు. ఈ విషయాన్ని బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భీమారెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణ

ఆదోని రూరల్: భారత ఎన్నికల సంఘం, ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ (ఐఐఐడీఈఎం) ఆధ్వర్యంలో బీఎల్‌వోలకు ఆరు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశమై మాట్లాడారు. ఆదోని అసెంబ్లీ నియోజకవర్గంకు చెందిన బూత్ లెవెల్ ఆఫీసర్లు శిక్షణ కార్యక్రమం ఈనెల 8, 9, 11, 14, 15, 16వ తేదీల్లో ఉంటుందన్నారు. బీఎల్‌వోలకు ఓటర్ల నమోదుకు సంబంధించిన విధానాలు, బూత్ స్థాయి పనితీరులో అవలంబించాల్సిన నిబంధనలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మొదలైన అంశాలపై సమగ్ర అవగాహన ఈ శిక్షణ ద్వారా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రమేష్, ఎన్నికల ఉప తహసీల్దార్ గాయత్రి పాల్గొన్నారు.

యూరియా కొరత రాకుండా చూడాలి

రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో సమావేశమై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు యూరియాను తప్పనిసరిగా రైతుసేవా కేంద్రాల ద్వారానే పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా సరఫరా, నిల్వలు, పంపిణీ ప్రక్రియపై పర్యవేక్షణ ఉండాలన్నారు.

మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు




క్యూఆర్‌కోడ్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, నాయకులు, కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి
- ఎమ్మిగనూరులో చంద్రబాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ

ఎమ్మిగనూరుటౌన్: మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఎన్నికల ముందు ప్రజలకు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తరువాత వాటిని అమలు చేయక మోసం చేయడం ఆయనకు అలవాటేనన్నారు. మంగళవారం పట్టణంలోని బాబు ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక ఆధ్వర్యంలో చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు చంద్రబాబు ఇష్టానుసారంగా ప్రజలకు హామీలిచ్చి నేడు అధికారంలోకి వచ్చి ఏడాదైనా వాటిని అమలు చేయక డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులు, రైతులు ఇలా ప్రతి ఒక్కరికి హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు. కేవలం పింఛన్లు మాత్రమే పెంచారని, వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఆందోళనలతో తల్లికి వందనం ఇచ్చారన్నారు. రైతులకు రైతు భరోసా హామీ గాల్లో కలిపేశారన్నారు. అదే మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన ప్రతి హామీని పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేశారని గుర్తు చేశారు.

హామీలపై నిలదీస్తే వేధింపులు

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నిలదీస్తే పోలీసులతో కేసులు పెట్టించి వేధింపులకు గురి చేస్తున్నారని ఎస్వీ అన్నారు. కొందరు పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. న్యాయంగా వ్యవహరించాలే కాని ఇలా అధికార పార్టీకి కొమ్ముకాయవద్దని హితవుపలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ మోసాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు.

బాబు మోసాలకు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మభ్యపెట్టే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాదైనా వాటిని అమలు చేయక ప్రజలను మోసం చేయయాన్ని ప్రజల్లోకి తీసుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై వుందని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక అన్నారు. గ్రామ స్థాయిలో తీసుకెళ్లి బాబు మోసాలను వివరించాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుట్టాప్రతుల్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శశికళ, వీరశైవలింగాయత్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రగౌడ్, మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డి, కేవీ కృష్ణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కేశన్న, నాయకులు లక్ష్మికాంతరెడ్డి, మాచాని వెంకటేష్, విరూపాక్షిరెడ్డి, బుట్టా శివనీలకంఠ, రాజారత్నం, సునీల్‌కుమార్, శివప్రసాద్, యూకే రాజశేఖర్, రియాజ్‌అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.